## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.24-11-2017.**

## హత్య మరియు దొంగతనం కేసులో నిందితునకు యావజ్జీవ కారాగార శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో 2012వ సంవత్సరంలో **క్రైం.నెం.544/2012 సెక్షన్ 302, 201 379 ఐ.పి.సి** కేసులో నిందితుడు ద్వారకా తిరుమలకు చెందిన పోలుబోయిన వంశీ కృష్ణా (33)కు ఈ రోజు అనగా ది.24.11.2017న 5వ అడిషినల్ సెషన్స్ కోర్టు వారు నిందితునకు యావజ్జీవ కారాగార శిక్ష మరియు రూ.3,000 జరిమానా విదించడమైనది.

వివరాల్లోకి వెళితే.. తూర్పుగోదావరి జిల్లా, రాదేయపాలెంకు చెందిన నురుకుర్తి శామ్యూల్ గారి మూడవ కుమార్తె అయిన నురుకుర్తి మౌనిక (20) యమ్.బి.ఎ కోర్సు ఏలూరులో ఎస్.వి.పి.జి కాలేజ్‌నందు చదువు చున్న సమయంలో ముద్దాయి అయిన పోలుబోయిన వంశీ కృష్ణాకు పరిచయం ఏర్పడి వీరిద్దరు ప్రేమించుకున్నారు వారి ఇద్దరి చదువు ఏలూరులో పూర్తి అయిన తరువాత మౌనిక గ్రూప్-2 పరిక్షలు కొచింగ్ నిమిత్తం హైదరాబాద్ వెళ్ళినది, ముద్దాయి అయిన వంశీ కృష్ణా విజవయవాడలో ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తుండగా ది.04.08.2012వ తేది మౌనికా విజయవాడ వచ్చి వంశీ కృష్ణాను కలిసి మౌనిక తనను వివాహం చేసుకోమని వత్తిడి చేయడంతో అది భరించలేక మౌనికను ఎలాగైనా అడ్డు తొలగించుకోవాని పథకం ప్రకారం మౌనికను ఉదయం 10.30 గంలకు మోటారు సైకిల్‌పై తనను ఎక్కించుకుని వివాహంచేసుకుంటానని నమ్మబలికి రాజమండ్రి వైపు వెళ్ళుతూ మార్గమధ్యలో కూరెళ్ళగ్రామం సమీపంలోని ఎన్.హెచ్ రోడ్డు ప్రక్కన చెట్ల పోదలలో వంశీ కృష్ణా పథకం ప్రకారం ముందుగా తనతో తెచ్చుకున్న కూల్‌డ్రింక్‌లో పురుగు మందు కలిపి దానిని మౌనికకు త్రాగించ్చి అంతట అపస్మారక స్థితిలో ఉన్న మౌనిక వంటిపైన ఉన్నటువంటి బంగారు వస్తువును దొగిలించి, అటుగా వెళ్ళుతున్న ఆటో ఎక్కించి తాడేపల్లి గూడెం గవర్నమెంట్ హాస్పటల్‌కు తీసుకుని రమ్మని ఆటోడ్రైవర్‌కు చెప్పి తను బైకుపై వస్తానని చెప్పి అక్కడ నుండి వంశీ కృష్ణా ఉడాయించినాడు. అంతట ఆటోడ్రైవర్ ఆమెను గవర్నమెంట్ హాస్పటల్‌లో జాయిన్ చేయించగా డాక్టరు గారు మౌనిక అప్పటికే చనిపోయినట్లు చెప్పగా, ఆటోడ్రైవర్ తాడేపల్లి గూడెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినాడు. అంతట పోలీస్ వారు అనుమానస్పద మృతిగా కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు.

మౌనిక ఇంటికి చేరలేదు అని తన తండ్రి హైదరాబాద్‌లోని తన పెద్దకూతురుకి ఫోన్‌ద్వారా అడుగగా ఆమె విజయవాడలోని వంశీ కృష్ణాతో కలిసి తన పెళ్ళి గురించి మాట్లాడినట్టు చెప్పగా, అంతట మౌనిక తండ్రి విజయవాడలో విచరించగా వంశీ కృష్ణాతో బైకు పౌన వెళ్ళినట్లు చెప్పగా ది.08.08.2012వ తేది విజయవాడ పటమట పోలీస్‌స్టేషన్‌లో తన కూతురు కనిపించడం లేదని దానికి గల కారణం వంశీ కృష్ణే అని ఫిర్యాదు చేయగా పటమట పోలీస్‌వారు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు. ది.05.08.2012వ తేది తాడేపల్లి గూడెం పేపర్ ప్రకటనలో అనుమానాస్పదంగా ఉన్న మౌనిక ఫోటును మరియు ఆమె దుస్తులను తన పెద్ద కుమార్తె గుర్తించి ఆమె తన చెల్లెలు మౌనికగా నిర్ధారించుకుని పటమట పోలీస్‌స్టేషన్‌లో మౌనిక అక్క జ్యోతి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసును ది.18.08.2017వ తేదిన హత్య కేసు మరియు దొంగతనం కేసుగా మార్పు చేసి పటమట ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు గారు కేసును దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన పోలుబోయిన వంశీ కృష్ణా (33) ను ది.22.08.2012వ తేది అరెస్టు చేసి అతను దొంగిలించన బంగారపు వస్తువులను స్వాదీనం చేసుకున్నారు. పై కేసులో వంశీ కృష్ణాపై నేరం నిరూపించ బడటంతో ఈ కేసులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యుటర్ ప్రాసిక్యుషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 16 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 5వ అడిషినల్ సెషన్స్ జడ్జి శ్రీమతి ఎమ్.బబిత గారు ఈ రోజు అనగా ది.24.11.2017న నిందితునకు నిందితునకు యావజ్జీవ కారాగార శిక్ష మరియు రూ.3,000 జరిమానా విదించడమైనది.

---xx---